

# ఎగువ దిగువ

బొగంటి శంకర్

జాతి ప్రగతి దారిలో పోతోంది. జాతీయ రహదారిలో నైట్ డీలక్సు బస్సు పోతోంది. నా మనస్సు డీలక్సులా పోతోంది! మూడు వందల కిలోమీటర్ల పొడవు చేతులుండాలి రాధ ఆలింగనానికి! ఈ దూరం, ఈ ఎడబాటూ రాధకీ – నాకూ షష్ఠిపూర్తిలతో వచ్చినవి కావు. స్త్రీ విద్య మధ్య తరగతి జీవితపు ఎడారుల్లో ఏ. సి. రూముల్ని నిర్మించింది. ఆ చలువ గదుల్లో ఉల్లాసానికి లోటులేదుగాని వాటిల్ని చేరేందుకు మాత్రం రోజూ ఎడారిలో నడవాలి! ఆ ఎడారి నడకే ఈ డీలక్సు ప్రయాణం! ఆమె అక్కడ. నేను యిక్కడ. పుట్టుకతోటే నేను తెచ్చుకున్న కొన్ని బాధ్యతలు. ఆమెకూడా తెచ్చిన కొన్ని కర్తవ్యాలు. ఉద్యోగాలు ఒక ఊర్లో దొరికితే ప్రయాసలు, ప్రయాణాలూ ఉండేవి కావు! కొన్నాళ్ళ ప్రయాణం రొమాన్సుగానే ఉంది కాని యిప్పుడో న్యూసెన్సుగా మారింది. చేసేందు కేమీ లేదు గనక, అనుకోకుండా వచ్చిన రెండు శెలవలకీ మరో రెండు కలిపి ఆత్రంగా బస్సులో కూలబడ్డాను.

నాకు రెండు సీటుల ముందు ఓ అమ్మాయి ఉంది. ఆ అమ్మాయి మెడలో నల్లపూసలు కనిపిస్తున్నాయి. నాలాగే ఆవిడానేమో! పెళ్ళాం కోసం నే వెళ్తుంటే, మొగుడి కోసం ఆమె వెళ్తోంది కాబోలు!

బస్సు బయల్దేరే సమయానికి రిక్షావాడూ, మరో యిద్దరు మనుషులూ కలిపి మోసుకొచ్చేరో ముసలాయనని. డ్రైవరు, కండక్టరు ఆయన రావడానికి వీల్లేదన్నారు, ఆయన వాలకం చూసి భయమేసి! ఆయన కూతురు, (కాబోలు, పోలిక లున్నాయి) మరో మొగుడ్నాయనా, "సీరియస్ కాదు; పట్నం అర్జంటుగా తీసుకెళ్ళాలి, హాస్పిటలులో చేర్పించాలి" అని బతిమాలుకున్నాక, మానవత్వం ఎక్కడో అంతరాత్మని ముల్లుగుచ్చి పొడిస్తే ఒప్పుకున్నారు వాళ్ళిద్దరూ, బస్సులో ఎక్కించేందుకు. ఆయనకు కాళ్ళు పడిపోయాయి గెడ్డం పెరిగిపోయి ఉంది. దగ్గుతూ భయంకరంగా ఉన్నాడతను. వాళ్ళ ముగ్గురూ అతికష్టంమీద కుదేసేరు బస్సులో ఆయనని. ఆయన ప్రక్కనే ఆయన కూతురు కూర్చుంది. రెండు తువ్వాళ్ళు, ఉమ్మేందుకు చిన్న గిన్నె వాళ్ళ ప్రక్కనే ఉన్నాయి. ఆయన దగ్గు నాకు జీవితంమీద విరక్తిని కలిగిస్తోంది. తల తిప్పేసి ముందున్న అమ్మాయిని చూడగానే నా రాధ గుర్తొచ్చింది. రాధ నవ్వు, మా యిద్దరి ఆనందం గుర్తొచ్చి ఒళ్ళు పులకరించింది. ప్రసూతి వైరాగ్యం! శ్మశాన వైరాగ్యం!!

నా పక్కనే ఓ ఉద్యోగస్థుడు కూర్చున్నాడు. తనకా బస్సు అందడం అదృష్టమనీ, బస్సుకోసం లారీలో పది కిలోమీటర్ల దూరంనుంచి తను చేసిన ప్రయాణాన్నీ, అర్జంటుగా తను వెళ్ళాల్సిన పనినీ ఓపెన్ హార్టెడ్‌గా, వాళ్ళింటి మనిషిలా నాకు చెప్పేడతను.

నా వెనకాల సీట్లో ఓ సర్దార్‌జీ కూర్చున్నాడు. అతని మొహంలో కోపం, చిరాకూ ఉన్నాయి. సీటులో నిండుగా ఉన్నాడతను. చేతిలో కడియం, తలకి టర్బను ఉన్నాయి. వెనకాతల సీట్లోంచి చిన్నపిల్ల "బూచి, బూచి" అంటోంది అతణ్ని చూపిస్తూ. "తప్పు... తప్పు..." అని దాని నోరు మూస్తున్నాడు వాళ్ళ నాన్న.

యింకా ఎందరో ఎవరి పనుల కోసం, ఎవరి గమ్యాలకోసం వాళ్ళు! రేపు పొద్దున్నే రాధ ముందు వాలడానికి నేను!

రెండ్రోజులైై కురుస్తున్న వర్షం కొంచెం తెరిపినిచ్చింది. అయినా చిన్న చిన్న తుంపర్లు తగ్గలేదు మేఘాలు నిలకడగా ఉండక – నా ఆలోచనల్లా – పరుగులు తీస్తున్నాయి. లైట్లన్నీ ఆర్పేసేడు డ్రైవరు. చీకటిగా, చల్లగా నా ఆతృత వేగంతో బస్సు పోతోంది. బస్సు వేగంతో ఆలోచనలు నాలో మూగుతున్నాయి. కిటికీలన్నీ మూసి నిద్రలోకొరిగేరు యించుమించు అంతా. ఇలాటి సమయాల్లో రాధని గురించి ఆలోచించడమంటే నాకెంతో సరదా. రోజులో ఒంటరిగా, నా పట్టింపు ఎవరికీ లేకుండా చేసుకొని రాధని నాలో నేను చూస్తూనే ఉంటాను. అప్పుడు నా నోట్లో సిగరెట్టు విధిగా ఉంటుంది. ఇప్పుడూ సిగరెట్టు వెలిగించేను. అగ్గిపుల్ల వెలుతురిలో బస్సులోని వాళ్ళంతా ఓసారి లీలగా కనిపించి, నేనార్పేయగానే మాయమయ్యేరు. మరో రెండు అగ్గిపుల్లలు వెంటనే బస్సులో వెలిగేయి. సిగరెట్టు వాసన బస్సంతా నిండింది. తాతగారు నిముషం పాటు గుక్కతిరగని దగ్గు దగ్గేడు. వెనకనుంచి సర్దార్‌జీ నా భుజం తడుతూ "సిగరెట్ మత్ పీవో..." అన్నాడు. ఆ వాక్యం బ్లంట్‌గా ఉంది. ఇంతలో "కండక్టర్ సాబ్..." అని కేకేసాడతను. చాలాసార్లు తిరుగుతూండడంవల్ల కండక్టరు నేనెరిగినవాడే. అయినా సిగ్గేసి సిగరెట్టు ఆర్పేసేను, కాలికింద వేసి చెప్పుతో మట్టివేస్తూ. వెలిగిన మరో రెండు సిగరెట్లూ ఆరేయి. సర్దార్‌జీ వాక్యం మాలో భయాన్ని వెలిగించింది. వెనక్కి తిరిగిచూసేనతన్ని. ముడుచుకుపోయి కూర్చున్నట్లనిపించేడు చీకట్లో. నిర్వీర్యులుగా చిత్రిస్తూ చాలా కథలు సర్దార్‌జీలమీద దేశంలో ఉన్నా, వాళ్ళంటే దేశంలో అంత భయం కూడా ఉంది! ముప్పతిప్పలూపడి బలవంతాన కళ్ళుమూసి నిద్రపోయేను. సీటు బాగుండడంవల్ల ఆఫీసులో అలసిన ఒళ్ళు స్పృహలేకుండా రెస్టు తీసుకుంది.

తుళ్ళిపడి లేచేను, పెద్ద పెద్ద కేకలమధ్య. తెల్లవారిపోయింది. బస్సాగిపోయి ఉంది. కళ్ళు నలుముకుంటూ బస్సు దిగేను. సగం దూరం వచ్చి, త్రిశంకు స్వర్గంతో ఆగిపోయింది బస్సు.

"నల్లమన్ను రోడ్డుకి రెండు పక్కలా వేస్తే టైర్లు కూరుకుపోతాయని తెలీదేంటి యింజనీర్లకి? అసలీ దేశమే అంత! ఈపాటికంటికెళ్ళాల్సింది, సగంపైగా దూరం వచ్చి ఆగిపోయేం. వెధవన్ని తంతే బుద్ధొస్తుంది." అంటున్నాడో మధ్యవయస్కుడు ఎస్. ఐ తో.

"నామీదరుస్తే నేనేం చేస్తాను? కావలిస్తే కంప్లైంటు రాసుకోండి. ఇంజనీరుకాపోతే మినిష్టరుకి రాయండి. సూపర్వైజర్లు పని మనుషుల్ని పెట్టాయించేరు. ట్రాఫిక్కాగిపోయిందని మేం వచ్చేం" అన్నాడు ఎస్. ఐ.

"ఆఁ ఆఁ కంప్లైంటు రాసి వాళ్ళ చుట్టూ మమ్మల్ని తిరగమంటారు! దాంతో ఏమాత్రం పనవుతుందో మాకు తెలుసు."

"నీ యిష్టం వచ్చింది చేసుకోవయ్యా. నీతో వాదం నాకనవసరం." అని, "ఒరేయ్ పరమేశూ – యిద్దరిటున్నారు. నువ్వటుపోయి చూడు" అని పోలీసుకి చెప్పేడతను. ఆ పోలీసుతో పాటు అతనూ నడిచేడు.

సైన్స్ ఆఫ్ హ్యూమర్
గల
నండూరి రామమోహనరావు
రచనలు



| | | |
|---|---|---|
| విశ్వరూపం (మార్పుచేర్పులతో 2వ ముద్రణ) | | 35-00 |
| నరావతారం | విజ్ఞానం | 10-00 |
| హరివిల్లు | బాలసాహిత్యం | 5-00 |

ప్రపంచ ప్రఖ్యాత (అనువాదపు) నవలలు

| | | |
|---|---|---|
| రాజు-పేద | మార్క్‌ట్వేన్ | 9-50 |
| టామ్ సాయర్ | " | 8-50 |
| హకల్ బెరీఫిన్ | " | 9-00 |
| విచిత్రవ్యక్తి | " | 6-00 |
| కాంచనద్వీపం | రాబర్ట్ లూయీ స్టీవెన్సన్ | 8-00 |

మీకు కావలసిన పుస్తకాల ఖరీదులో 1 రూపాయి తగ్గించి ముందుగా M.O పంపితే పోస్టు ఖర్చులు మేమే భరించి ఆ 1 రూపాయికి వి.పి. పోస్టులో పంపగలము.

నవోదయ

నవోదయ పబ్లిషర్స్
విజయవాడ-2.. గుంటూరు-2


## హృదయ ఘోష

ఈ ఉదయం నా హృదయం
స్వాతంత్ర్య సందేశాలు విని కులకటంలేదు.
చీద భారతాన్ని చూసి కుములుతోంది.
దేనికున్నది స్వాతంత్ర్యం ? దేన్ని చూసి సంతసం ?
ప్రతి మనిషికి తిండి బట్ట నిలువ నీడ
దండిగ పండుతున్నాయనా ? సంతోషం ?
మనిషి మనసులో సమతా మమతలు
పొంగిపొరలి వరదలై ప్రవహిస్తున్నాయనా ?
ఆనందం ?
ఊకదంపుళ్ళకే వుంది స్వాతంత్ర్యం ?
ఆదరణలో అది శూన్యం
పిల్లల్ని కనడానికి లేని స్వతంత్రం; వాళ్ళను
పనికిమాలినవాళ్ళుగా చేయడాని కది పుష్కలం;
అందుకే నేనంటాను మనిషి మనసు వికసించాలని
ఈ జెండాల పండగ జాతికి దండగ కారాదని
అందాకా రివాజుగా ఈ రోజుకు స్వాగత గీతి
పాడలేను.
ముందునాటికైనా అందుకు మోజు
పడుతున్నా నేను
నిరీక్షణా కావ్య నిర్మాణమే నిండైన నేటి
తప్పనిసరి మరి.

— "సునంద"

## ఎగువ - దిగువ

"ఈ ఎగువ ఏళ్ళై బళ్ళాగిపోయేయి. ఆ దిగువ నలభై అయిదున్నాయట. నీతో కాపోతే ఎవడితో వాదిస్తాం ? తలకాయ నొప్పి వచ్చి చస్తున్నాం—" అని ఆ ఆవేశపరుడు విసుక్కుంటూ నేవకొమ్మ తెంపి పళ్ళు తోముడం మొదలెట్టేడు.

లారీలాగిపోయిన దగ్గరకొచ్చేము. అట్నుంచి, యిట్నుంచి రెండు లారీలు క్రాస్‌చేసే ప్రయత్నంలో రోడ్డు దిగి, వర్షానికి బురదైన వల్లమన్నులో టైర్లని యిరికించుకున్నాయి. రోడ్డు ఇడిగా, ఏడుస్తూ. రోడ్డుపక్కన వల్లమన్ను ఊబిలా. రెండు లారీలూ నేషనల్ పెర్మిట్ లారీలే. వాటిలోని కొండలా ఎత్తుగా ఉన్న లోడు చెట్ల కొమ్మలకి తగుల్తున్నాది. గజేంద్రుడి కాలిని పట్టిన మొసలిలా బంకమన్ను పట్టుకుంది వాటి వెనక టైర్లని. రోడ్డా సింగిలు రోడ్డు. ఏ బండైనా రోడ్డు దిగకుండా తప్పించుకుపోలేదు మరో బండిని ! ఆడ, మగ, ముసలి, ముతక ఎందరో పనివాళ్ళు బంకమట్టిని పారలతో తీస్తూ చిన్న చిన్న రాళ్లను వేస్తున్నారు, లారీలను పైకి లాగేందుకు. యవ్వనాన్ని పనిలో అందరికీ చూపిస్తూ ఆడవాళ్ళు ! కాయకష్టంలో శక్తుల్ని

తిరిగిస్తూ మగవాళ్ళు! చదువుకొనే వయసులో చాకిరీలు చేస్తూ పిల్లలు! హేట్లు పెట్టుకొని అజమాయిషీ చేస్తూ కొందరు లాటీకర్రల నాడిస్తూ పనిచెపుతూ పోలీసులు. 'ఆటో' కులమంతా అక్కడే ఈని ఉంది! బుర్రకి తోచింది చెప్తున్నారు వాళ్లాను. పక్క పల్లెల పిల్లా–పాపా అక్కడే మూగి చూస్తున్నారు.

పన్నెండు టన్నులకి మించిన లోడుతో నేషనల్ పెర్మిట్ లారీలు పన్నెండుకి పైగా ఉన్నాయి టార్పాలిన్లతో లారీల్లోని లోడ్లు దళసరి తాళ్లతో కట్టబడి ఉన్నాయి. పేసెంజరు బస్సులు, సూపర్ ఎక్స్‌ప్రెస్‌లు, సూపర్ డీలక్సులు, కారులు బారులుగా ఎగువవీ – దిగువవీ ఆపబడి ఉన్నాయి, దూరం దూరంగా, బేచీలుగా. దేవుడి గుడి గోపురంలా ఎత్తుగా గడ్డితో రెండు లారీలున్నాయి.

వేపబ్రష్షుతో పళ్లు తోముకున్నా. వేడిగా ఏదైనా తాగాలనుంది. ఖాళీగా ఉంది కడుపు. తొమ్మిది దాటింది టైము. మూడు రోజుల లీవు తర్వాత వచ్చిన సూర్యుడు వేడిగా ఉన్నాడు. పాక టీ కోసం యిటు రెండు కిలోమీటర్లు, అటు మూడు కిలోమీటర్లు పోవాలిట. నడిచే ఓపికలేక బస్సెక్కేను. చూసి చూసి అలిసిపోయి నిరాశతో బస్సులో కూర్చున్నారు సగానికిపైగా. నల్లపూసల అమ్మాయిని చూస్తే రాధే గుర్తొచ్చింది. మొగుడు దగ్గరుంటే కాఫీకి తీసుకెళ్లేవాడేమో! తాతగారిని చూసుకుంటూ ఆయన కూతురు పక్కనే కూర్చుంది. ఆయన దగ్గు మాత్రం ఆపలేదు. మొహాలు తేలేసుకుని కొందరు, నిద్రపోతూ కొందరు పడిగాపులు కాస్తున్నారు బస్సులో. డ్రైవరు, కండక్టరు బయట అజమాయిషీలోనే ఉన్నారు. వాళ్లిద్దరూ లేని బస్సు అమ్మా–నాన్నా పై ఊరెళ్లిన యింటిలా ఉంది. సిగరెట్లు మాత్రం ఉన్నాయి, సర్దార్‌జీ పుణ్యమా అని. నా పక్క ఉద్యోగస్థుడు – రామారావు – సిగరెట్టడిగేడు నన్ను. ఇద్దరం కలిసి మళ్లీ బస్సు దిగేం.

"అసలు మొరం వెయ్యాలి సార్ గట్టర్స్ లోని నల్లమన్నే ఎత్తిపోసేసేరు! బి. సి. సాయిల్ రోడ్డుపక్కనేస్తే ఏమౌతుంది?" అన్నాడతను.

"మొరం దూరంగా పోతేగాని దొరకదు కాబోలు" అన్నా.

"అదీ అవొచ్చు. లేక–" అని నవ్వేడతను.

"అదీ కరక్టేమోలెండి–" అన్నా ఆయన నవ్వులోంచి ప్రతిధ్వనించిన వ్యంగ్యాన్ని ఉద్దేశించి.

"కాఫీ తాగొద్దామా?" అనడిగేడతను.

"బాగా దూరం పోవాలండీ. బ్యాగులు కూడా మోసుకెళ్లాలి–" అన్నా.

దిగబడిన లారీల్లోని బస్తాలన్నీ వేపచెట్టు కింద పెట్టేసేరు. ఎగువ కెళ్ళే లారీ డ్రైవరు స్టార్ట్ చేసేడు. వేసిన రాళ్లమీంచి మెల్లిగా, టైర్లు బురదలో జారుతూంటే, తాగుబోతు వాడిలా ఊగుతూ, దిగువ లారీని ఆ లారీ దాటింది. పనివాళ్ళు, డ్రైవర్లు, క్లీనర్లు, పేసెంజర్లు, టోపీవాళ్ళు, పోలీసులు, పిల్లలు చప్పట్లు కొట్టేరు, గట్టిగా నవ్వుతూ, ఆనందంలో. సమిష్టి కష్టానికొచ్చిన ఫలితం! ఆ లారీని డైరక్టు చేసుకుంటూ చాలా మంది అలా దారివెంట వెళ్ళేరు. రాను రాను దటాస్తున్న వెహికల్సు దూర దూరంగా ఆపబడి వున్నాయి గట్టి నేలనీ, కాస్త చోటు కున్న జాగానీ చూసుకుని మరీ ఆపుకున్నారు రాత్రి వాళ్ళు. ఓ మంచి చోటు చూసుకుని లారీ నాపి, లోడును మోసుకొచ్చి ఎక్కిస్తున్నారు దాంట్లో. దిగువ లారీ కూడా తూగుతూ తూగుతూ ఊబిలోంచి బైటపడి రోడ్డెక్కింది. దాన్ని దూరంగా మంచి జాగాలో ఆపి లోడను మళ్ళీ దాంట్లో కెయ్యడం మొదలెట్టేరు.

"మూడు బడులున్నాయండి వినండి–" అని నా మొహాన్ని అతనివైపు తిప్పించేడు రామారావు.

"చెప్పండి, వింటున్నా" అన్నా.

"మొదటో బడిలో న్యాయం తప్ప అన్యాయం లేదు. సేవ తప్ప స్వార్థం లేదు. రెండో బడిలో స్వార్థంతో కూడిన అన్యాయం వుంది. కాని ఆ స్వార్థం ఎవరికీ యిబ్బందిపెట్టనిది. మూడో బడి వుంది. అదే యిది–" అంటూ బురదని చూపించేడు రామారావు

"కరక్ట్ ... కరక్ట్" అన్నా.

"రాత్రి మీరు సిగరెట్ కాల్చడం మూడో బడిలో చేరడమే. అయితే అది చిన్న స్కేలులోది. సర్దార్‌జీ భయంతో మీరా పని మానేసేరు. ఇలాటి ఘోరం ఆపడానికి కూడా ఎవరి భయమో వుండాలి–" అని "మీరేమనుకోలేదుగా?" అనడిగేడు రామారావు.

నేను నవ్వేను. "మీరు బాగా మాట్లాడ

## చిన్ని కృష్ణుడా?



ఫొటో : ఎస్. హెచ్. ప్రసాదరావు.

తారే–" అని అతన్ని ప్రశంసించేను. మేం బస్సులో కెళ్ళేసరికి అంతా ఆనందంగా కనిపించేరు. డ్రైవరు సీట్లో డ్రైవరు, కండక్టరు సీట్లో కండక్టరు కూర్చునున్నారు. మా బస్సు పదకొండో నంబరులో వుంది. "టీ–టీ–" అని సర్దార్‌జీతోపాటు నుగ్గురు అరిచేరు. "పావుగంటలో వెళ్తాం. ఇక్కడ మంచి టీ దొరకదు" అన్నాడు కండక్టరు. పదిన్నరవుతూంటే స్టార్టరు నొక్కేడు డ్రైవరు. అందరం బయటికి చూస్తూంటే తూలుకుంటూ, తూలుకుంటూ బస్సు దాటులోంది తక్కిన బళ్లని. దిగువ బస్సులు కూడా కదులుతున్నాయి మెల్లగా. మైలుదాకా ఆపున్న వెహికల్సు కనిపిస్తూనే వున్నాయి.

ఓ పెద్ద కల్వర్టుమీద మరో బస్సుని మా బస్సు క్రాస్‌చెయ్యగానే "ఏమండీ–" అన్న పిలుపు వినిపించింది. అది నేను బాగా ఎరిగిన కంఠం. వెంటనే కిటికీలోంచి తలని బయటికిపెట్టి చూసేను. అవతలి బస్సులో రాధ మొహం, ఊపుతూన్న చెయ్యి కనిపించేయి. "రాధా–" అని గట్టిగా అరిచేను అప్రయత్నంగా. బస్సులో అంతా నావైపే చూసేరు. "ఆపండాపండి, నే దిగిపోతా" అని "తాడు బెల్లుని" అందుకొని గట్టిగా కొట్టేను. రామారావు ఆశ్చర్యంగా నన్ను చూస్తూంటే, "నా వైఫ్" అని, బ్యాగు తీసుకొని కాళ్ళతో దార్లో వున్న అందర్నీ తన్నేస్తూ నడిచేను. మా బస్సు దిగగానే దూరంగా ఆగిన ఆ బస్సుని చూసి, మా బస్సు తలుపుని వెయ్యకుండా, పరిగెట్టేను. ఆ బస్సులోకి నే నెక్కేసరికి రాధ తలుపు దగ్గరే నిలబడి వుంది. రాధ పక్కన కూర్చున్నావిడ ముందు సీట్లోకి వెళ్ళగానే నేను రాధ పక్కనే కూర్చున్నాను. అందరూ మావైపే చూస్తూంటే కండక్టరు టిక్కెట్టుకోసం వచ్చేడు. టిక్కెట్టు తీసుకున్నాక ఆయాసం కొంచెం తగ్గింది నాకు

"ఉత్తరం రాయకుండా బయల్దేరేవేం?" అనడిగా రాధని మెల్లిగా.

"మీరెందుకు రాయలేదు?" అంది రాధ.

"నిన్ను సర్‌ప్రైజ్ చేద్దామని--" అన్నా.

"నేనూ అంతే" అంది రాధ.

"ఎప్పుడాగిపోయింది మీ బస్సు?" అనడిగా.

"తెల్లారుఝామున రెండుగంటలకి. మీది?"

"మాదీ రెండుకే."

"కాఫీ తాగేరా?" అని రాధ అడిగితే లేదన్నట్లు పెదాలు విరిచేను నేను.

"వెనక్కివెళ్లి తాగేం మేం" అంటూ ముందున్న వాళ్ళనిద్దర్ని చూపించింది రాధ.

"ఛఛ, ఎంత పనైంది, కాఫీ కొద్దామనుకునే మానేసేను. వస్తే నిన్ను కలిసేవాణ్నే! ఈ టైమంతా కలిసే వుండేవాళ్ళం!!" అన్నా.

ఇద్దరం ఒకళ్ళని చూసి ఒకళ్ళం నవ్వుకున్నాం. నల్లమన్ను మమ్మల్ని కలిపింది! మాపాలిటి కీడు కాదు, మేలు అయింది! 'నా' ఊర్లో మేం ఇద్దరం రిక్షా ఎక్కేసరికి నాలుగువ్వరయింది!